**కథ**

అలజడిగా ఉంది నీలిమకు. నీలిమ కళ్ళు నీలాకాశాన్ని నింపుకున్నట్లుగా ఉంటాయి. అతను తన కళ్ళల్లోకి చూసినప్పుడు సముద్రంలో మునిగిపోతున్నట్లుగా ఉక్కిరిబిక్కిరి అయినట్లుగా ఊపిరి బిగపడుతుంటాడు.

అతనికి ''నీ కళ్లలోకి చూస్తే అనంతంలో జారుతున్నట్లుంటుంది'' అనెప్పుడూ చెప్పలేదు నీలిమ. అది చెప్తే దాని తరువాత ఇంకోటి, ఇంకోటి చెప్పాలనిపిస్తే అలా చెబుతూ వెళ్ళిపోతే చివరకూ చెప్పకుండా ఉండలేని స్థితి వచ్చేస్తుందని భయం. ఆ భయం అతనికుండదా? అనుకుంటే ఉంటుందేమో తనను చూసి ఘనీభవించిపోయేవాడు. ఆ నిశ్చలస్థితిలోనే ఉండిపోయేవాడు.

# పూలదారి వెంట...

''గుండెకు కెరటాలుంటాయి. అవి ఆనందం ఎగసి కళ్ళల్లో విరిగి పడుతుంటాయి. పెదవు అంచులకు ఢీకొంటాయి'' అని తెలిసేది అత తప్ప వేరే ఏవీ కనిపించనప్పుడు, అతన్ని చూడగా కలిగే భావనల్ని తలుచుకుంటే అవి నిశ్శబ్దం తిరిగి వెళ్ళిపోయి గుండెలోనే ఇంకిపోయేవి. అత తోపాటు అతని చుట్టుప్రక్కల కూడా కనిపించి ప్పుడు.

అతని భావప్రకటనలు దూది పింజంత తేలి తేనె జారినంత మృదువుగా ఉండేవి: అతను చుట్ట ప్రక్కల ఎక్కడున్నా కళ్ళు అతన్ని చూడకపోయి ఏవో తరంగాలు చుట్టుముట్టి శరీరాన్ని మైమ పించి వేలమందిలోనైనా ఏకాంతాన్ని, ఏకాగ్రతను ఇచ్చేవి. వాటితోనే అతన్ని తనలో లీనం చేసు కుంటూ ఉండేది. చికాకు, కోపం, అలసట పో లంటే కళ్ళు మూసుకుని అతన్ని తలుచుకునేది పంచామృతంలో తలస్నానం చేసి తులసి నీళ్లల మునక వేసినట్టుండేది తాజాగా. గుండె గోదాట్ల ఈదులాడేది. కొబ్బరాకు చివర్లో కూర్చు ఉయ్యాలలూగినట్లుండేది క్షణం సేపే. మ మామూలయిపోయేది. ఆ క్షణాన్ని ఎంత నిలు కుందామన్నా నిలిచేది కాదు. ఆ నిలుపుకోవడాని చేసే ప్రయత్నమే తపస్సులా మారిపోయేది.

అతని ముందు మాటకూ, మాటకూ మధ గడ్డకట్టిన మౌనం రేపే ప్రకంపనాలు మనసును ని లేపేవి. మనసు ఆ వేడికి కరిగి కన్నులగుండా ప్రవహించేది. చెక్కిలి మీద నుంచీ జారి హృదయాన్ని తడిపేది. అంతలోకే అతను వెనుదిరిగి చూస్తూ తనను దాటిపోయేవాడు.

''భావనలింత ప్రగాఢమా! అనుభూతుల్లో ఇంత ఆరాటమా?' అని తడబడిన పెదవి కొమ్మకు నవ్వు పూచేది.

ఆ నవ్వునెవరైనా చూస్తారేమోనని దాన్ని గుండెల్లోకి తోసేసేది. 'బ్రతకనిస్తే స్పందనల లయల మధ్య ఆశల తీగల ఊయలలో లబ్‌డబ్ లాడనివ్వు లేదా నన్ను మూగబోనివ్వు' అని గుండె మారాం చేస్తే కనురెప్పలు మూసి పెదవులు బిగబట్టి గుండె మీద కినుక చూపేది. గుండె అలిగి ముడుచుకుపోయేది- 'పరిచయం లేనివాళ్లతో ప్రకంపనాలేమిటి?' అని మనసును కోప్పడేది.

అతను ఎక్కడ్నుంచీ వచ్చేవాడో తెలీదు. చల్లని చెట్లనీడలలో అక్షరూపంగా అడుగులు మోపుతూ అడ్డొచ్చిన పూలను చేతికర్రతో పక్కకు జరుపుకుంటూ తెల్లని నైట్ కోట్‌లో నడుస్తూ వెళ్ళేవాడు. అక్కడే రోజూ యూనివర్శిటీ బస్సు కోసం ఎదురుచూస్తూ నిలబడేది నీలిమ, అతనెళ్ళే వరకూ చూస్తూ.

ఎత్తుగా విశాలమైన షోల్డర్స్‌తో గాలిలో అల్లల్లాడే జుట్టుతో చిలిపికళ్ళతో చక్కారనవ్వుతో ఉండేవాడు కాదు.

ఛామనఛాయ! ఒక మోస్తరు హైట్. కాలికి హవాయ్ చెప్పులు దువ్వీ దువ్వని జుట్టు ... యినా విచ్చినట్టుండే పెదవులు, అతి ... లుగా ఉండే చూపులు, చేతిలో డైరీ. ఇంతే అతని రూపం.

మరి ఆ రూపానికే నీలిమకు 'ఎందుకంత ... తనకు?' అనిపించేది అతని చూపులు. అతని చూపులలా ఉంటాయి గాఢంగా. అతను చూపు తోనే ఆర్తిగా హత్తుకున్నట్లనిపిస్తుంది.

ఈరోజు అతని కోసమే ఎదురుచూపు. రెండు బస్సులు వెళ్లిపోయినా వెళ్లలేదు నీలిమ. అతనింకా రాలేదు. పువ్వులు మెత్తగా రాలుతూ దారంతా కప్పుతున్నాయి. సిమెంట్ చప్టామీద అలానే కూర్చుంది. అగ్రికల్చరల్ యూనివర్శిటీ రోడ్డది. ఎవరికివాళ్ళు క్లాసులయిపోయినట్లుగా వెళ్లిపోయారు. ఈరోజు ఫీల్డ్‌వర్క్ మానేసి మరీ ఎదురు చూస్తోంది నీలిమ. నీలిమ భుజాల మీద కూడా పువ్వులు రాలాయి. చక్కిలిగింతగా అనిపించింది. పగలంతా పడిన అలసట హాయిగా ఉంది.

'ఎదురుచూపెంత మధురం?' అనుకుంది.

అరగంటయ్యాక తెలిసింది అదెంత బాధాకరమో! అటూ ఇటూ తలతిప్పి చూసీ చూసీ మెడ నెప్పెడుతోంది. ఎవరు మలుపు తిరిగినా అతనేమో అనుకుని ఉలికి పడీ పడీ మెడ అలసిపోయింది. అతనింకా రాలేదు.

'ఛ! ఎదురుచూడ్డం అంత బుద్ధి తక్కువ పనింకొక్కటి లేదు' అనుకుంది.

లేచి బయలుదేరబోయేంతలో...

'అతను' మలుపు తిరిగాడు. ఆగిపోయింది నీలిమా? నీలిమ గుండెనా? రెండూ ఒక్కక్షణం ఆగి మళ్లీ కోలుకున్నాయి. అలాగే నిలబడి అతనొచ్చేవైపే చూస్తుండిపోయింది దగ్గరకొచ్చేదాకా. అతనూ ఆమె కళ్ళలోంచి గుండెల్లోకి దూసుకెళ్తూనే నీలిమ చూపుల్లోని ప్రత్యేకతను గమనిస్తూ నీలిమను దాటి వెళ్ళబోయాడు. పలకరిస్తాడేమో అనుకున్న నీలిమ ఆశ ఆగిపోయింది. నీలిమ మనసు తెగించింది.

''హలో'' అంది. అందుకోసమే అన్నట్లుగా ఆగిపోయాడు. వెనుదిరిగాడు. ప్రశ్నార్థకంగా చూశాడు కళ్ళు రెండూ టప్‌మని కొట్టి 'ఏమిటీ' అన్నట్టు చూశాడు.

''మిమ్మల్ని ఇంచుమించుగా రెండు నెలలుగా చూస్తున్నాను'' అని ముగించేలోపే-

'అవును' అన్నట్టు తల ఊపి 'నేను కూడా...' అన్నట్లుగా నవ్వాడు.

'నవ్వెంత బాగుందీ' అనుకుంది. ఆ అనుకోవడంలో అతన్నెందుకు ఆపిందో మరిచిపోయి చూస్తుండిపోయింది.

'చెప్పండి' అన్నట్టు చూశాడు. అప్పుడు తికమక పడిపోయింది నీలిమ. 'హలో' అనగానే కబుర్లు చెప్పేస్తాడనుకోకపోయినా, కబుర్లు మొదలె

డతాడనుకుంది. అయితే పోయి మొదలెట్టా లన్నది ప్రిపేర్ కాలేదు. ఏదో ఒకటి చెప్పాలని పించింది.


''మీరెందుకో నాకు చాలా నచ్చారు. పరిచయం పెంచుకోవాలని అనేలోపే-

తలకు చెయ్యి ఆనించి సెల్యూట్ కొట్టి చిటుక్కున నవ్వి చటుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయాడు తొందరతో కూడిన ఒక విధమైన భయబద్ధపు నడకతో.

'అవమానం...అవమానం' అనిపించింది నీలిమకు.

'అవమానించచడానికి కూడా హద్దులుండాలి' కసిగా తిట్టుకుంది. కాలేజీలో ఎంతో డిగ్నిఫైడ్ స్టూడెంట్ అని పేరు తెచ్చుకుని ఇప్పుడీ తింగరి బుచ్చోడి కోసం పడిగాపులు కాయడమేంటి? అతనేదో బిల్ క్లింటన్ లెవెల్లో సెల్యూట్ కొట్టి వెక్కిరించినట్లు వెళ్ళిపోవడమేమిటి? తన అంచనాలు తప్పుకావనే ఓవర్ కాన్ఫిడెన్స్ దీనికంతటికీ కారణం' అని తలమీద గట్టిగా కొట్టుకుంది.

అసలు అతన్ని చూసినప్పుడు తనకు కలిగే భావాలే అతనికి తనను చూసి నప్పుడు





కూడా కలుగుతాయని తనెందుకనుకోవాలి? అనవసరపు ఎక్స్పెక్టేషన్స్ ఎందుకు పెట్టుకోవాలి? 'చాలా మంచి అనుభవం నీ జీవితానికి' అని బుర్రను మళ్ళీ కొట్టుకుంది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఓటమికో అవమానానికో అర్థంకాలేదు. సిటీబస్ ఎక్కి ఇంటికెళ్ళాక కూడా రెండు రోజులు అదే డిప్రెషన్ మూడ్‌లో ఉండి కాలేజీకి కూడా వెళ్ళలేదు.

'ఎందుకు తొందరపడింది తను' అని ఎన్నోసార్లు ప్రశ్నించుకుంది ఆ రాత్రి. 'అతని చూపులకూ ప్రవర్తనకూ అంత తేడా ఏమిటి?' అని కూడా అనుకుంది.

మరుసటిరోజు అగ్రికల్చర్ యూనివర్శిటీ గేట్ ముందు సిటీబస్ దిగుతూ 'ఈరోజు అతనికి బుద్ధి చెప్పాలి' అనుకుంది.

ఫీల్డ్‌వర్క్ సరిగా చేయలేకపోయింది. ఫీల్డ్‌వర్క్‌లో పెట్టుకునే క్యాప్ కూడా తీసిపారేసి అలాగే ఎండలో చెమటలు కారుతూ వర్క్ అయిందనిపించింది.

రోజులాగే అతను కనిపించాడు. దగ్గరగా వెళ్ళి-

''చూడండీ, నా అంతట నేను మిమ్మల్ని పరిచయం చేసుకోవడానికో, పలకరించడానికో నేను ముందుగా రావడమనేది మీకు నామీద అలుసు ఏర్పరచి ఉండొచ్చు.

నచ్చనివాళ్లతో మాట్లాడడానికి మనసెంత కంట్రోల్ చేసుకోవాలో, నచ్చిన వాళ్లతో మాట్లాడకుండా ఉండడానికి కూడా మనసంత కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది. చాలారోజుల్నించీ మీరు నావైపు పలకరింపుగా చూడడం, పరిచయం ఉన్నట్లు నవ్వడం గమనించి, మీరు మొహమాటపడుతున్నారేమో అనుకుని నేను ముందుకొచ్చిన మాట నిజమే. అయితే దానికంత ఇన్సల్టింగ్‌గా ప్రవర్తించడం అనవసరం'' అంది.

ఎంత ఆపుకుందామనుకున్నా ఉద్వేగం ఆమె గొంతును వణికించింది.

అతను కూల్‌గా నవ్వాడు. మళ్ళీ సెల్యూట్ కొడతాడనిపించింది నీలిమకు. కానీ కొట్టలేదు. అలాగే చూస్తూ చూస్తూ వెనక్కి నడిచి 'బై' అన్నట్లుగా చెయ్యి ఊపి చటుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

'ఏంటీ జీవుడు! రక్తమాంసాలే కాదు మెదడు కూడా లేనట్టుంది చెప్పింది అర్థం చేసుకోవడానికి' అని కాసేపు అతన్ని మరచిపోయిన తిట్లు గుర్తుతెచ్చుకుని మరీ తనలోనే తిట్టుకుంటూ ఇల్లు

**శ్రీలత**

చేరింది. 'అతన్ని గుర్తు కూడా చేసుకోకూడదు. అనవసరంగా టైం వేస్ట్' అనుకుంది.

కానీ ఇల్లు చేరాక ఏ పనిచేస్తున్నా అతని కళ్ళు, అతని నవ్వు, అతని సెల్యూట్, అతని బై బై మళ్లీ గుర్తుకురాసాగాయి.

ఏమిటి అతని చూపులకూ, ప్రవర్తనకూ ఇంత తేడా- అనుకుంది. ఒకవేళ మూగవాడేమో! ఆ విషయం చెప్పలేక అలా ప్రవర్తిస్తున్నాడేమో అనుకుంది. 'ఏమయితే అయింది. అతని విషయంలో మాత్రం అంత ఇంట్రెస్ట్ చూపకూడదు' అనుకుంది. కానీ మళ్ళీ యూనివర్శిటీ గేట్ దగ్గరకు వచ్చేసరికి అతనే గుర్తుకొచ్చి నడక తగ్గిపోయి అప్రయత్నంగానే సిమెంట్ చప్టా మీద కూర్చుంది.

'ఈరోజే లాస్ట్' అనుకుంది కూడా. ఎంతసేపు ఎదురు చూసినా అతను రాలేదు. అరగంట, గంట గడిచాక కూడా అలానే కూర్చుండి వెళ్లిపోదాం అని లేవబోయేంతలో ఒక కుర్రాడు పరుగుపరుగున వచ్చి ముందు ఆగాడు.



''ఇదిగోండి. ఆ పూలవరకూ వచ్చి ఒకాయన మిమ్మల్ని చూపించి ఈ లెటర్ ఇవ్వమన్నారు'' అనేసి లెటర్ చేతిలో పెట్టి పరుగెత్తికెళ్ళిపోయాడు.

గులాబీరంగు కాగితం మీద బ్లూ కలర్‌లో నీలాలు పొదిగినట్లున్నాయి అక్షరాలు.

''మీకు,

మీ కళ్ళు, మీ భావాలు, మీ ఉద్వేగం అర్థం చేసుకోలేనంత అమాయకుడ్ని, ఫూల్‌ని కాదు నేను. మిమ్మల్ని చూస్తే కదిలివచ్చిన వసంతంలా అనిపిస్తారు నాకు. కానీ మూగకోయిలకు వసంతం వచ్చినా ఒకటే రాకపోయినా ఒకటే. డొంకతిరుగుడుగా మాట్లాడడం, మోసం చేయడం ఇష్టపడని వాణ్ణి. మీరు నా పరిచయం కోసం ఎంతగా ఆరాటపడుతున్నారో నేనూ మీ సాన్నిహిత్యం కోసం అంతగానూ ఉబలాటపడుతున్నాను.

కానీ ఒక ముఖ్య విషయం. చేయని నేరానికి శిక్ష అనుభవిస్తున్నవాణ్ణి. ఎలా వచ్చిందో తెలీని ఎయిడ్స్ బాధితుణ్ణి. మీ యూనివర్శిటీ దగ్గర్లో ఉన్న ఎయిడ్స్ హాస్పిటల్లో పేషెంట్‌ను. ఇంటి నుండి, సమాజం నుండి దూరంగా బోనులో బ్రతికే జంతువుల్లా ఉండే మాకు అభిమానాలు, ఆరాటాలూ ఉండకూడదనే వాస్తవం తెలిసిన వాణ్ణి.

అనుకోకుండా ఆ పూలదారిలో మిమ్మల్ని చూసిన నేను డాక్టర్‌ను అడిగి రోజూ అలా బయటకు వాకింగ్‌కు వెళ్లడానికి అతి కష్టమ్మీద అనుమతి తీసుకున్నాను. ఎవరితో ఎలాంటి సంబంధాలూ కొనసాగించనని మాట ఇచ్చి మరి. అదీ కేవలం మిమ్మల్ని చూడడానికే.

కోయిలను వింటాం. తీపిని తింటాం. సువాసనను పీలుస్తాం. అలాగే నేను మిమ్మల్ని చూస్తుంటాను అంతే. నన్ను పలకరించడానికి పరిచయం పెంచుకోవడానికి ప్రయత్నించవద్దు. నేనో భయంకర రుగ్మతనని మరిచిపోవద్దు. అయినా మీకిప్పటికే నా మీద అసహ్యం, జుగుప్స కలిగి ఉంటాయి. రేపటి నుంచి అనురాగం జాలువారే మీ కళ్లల్లో అసహ్యాన్ని చూడలేను. అందుకే నేనిక ఆ పూలదారి వెంట రాను. ఏ పరిమళాలనూ ఆస్వాదించి కలుషితం చేయను.

ఉంటాను
మీ హృదయస్పందన
హృదయ్!

నెమ్మదిగా కవర్ మూసింది. 'ఇంత చిన్న విషయానికా ఇతను తనను ప్రక్కన పెట్టింది' అనుకుంది. 'తను అతని సాన్నిహిత్యాన్నే కానీ శరీరాన్ని కోరుకోలేదే. అతని శరీరానికి ఎయిడ్స్ ఉండొచ్చు స్నేహానికి కాదే. అతను మరీ ఇంత తక్కువ అంచనా ఎందుకు వేశాడు తన గురించి ' అనుకుంది.

'ఈ ఎయిడ్స్‌తో బాధపడే వాళ్లంతా ఇలాంటి ఆత్మన్యూనతా భావంతో భయపడుతూ తమను తాము కూపస్థంలోకి తోసుకుంటున్నారేమో. హృదయాలకు ఎయిడ్స్ వచ్చిన వాళ్లెందరో సమాజంలో విచ్చలవిడిగా తిరుగుతుంటే ఏ తప్పూ చేయకుండా శరీరానికి ఎయిడ్స్ వచ్చిన వాళ్ళు అంటరాని వారెందుకవుతారు' అనుకుంది. మెల్లగా లెటర్ మడిచి ఎయిడ్స్ హాస్పిటల్ వైపు నడిచింది ఊరూ, పేరూ తెలియని తన నేస్తం కోసం.

మరుసటిరోజు అడ్డంగా ఉన్న పూలరేకులను అరికాలితో జరుపుతూ ఇద్దరూ ఆ పూలదారి వెంట నడుస్తూ, కబుర్లు చెప్పుకుంటూ కళకళలాడుతూ ఆనందాన్ని వెదజల్లుతూ వెళుతుంటే రాలిన పూలకు సరికొత్త పరిమళాలద్దినట్లుంది.

★

## రైమా ఆశ

***ఎప్పుడూ ఒకేరకం పాత్రలు చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తుంది. అందుకే కొంత మంది తారలు గ్లామర్ నుంచి ఆర్ట్ చిత్రాలకి, మరికొంతమంది ఆర్ట్ చిత్రాలనించి గ్లామర్ చిత్రాలకి జంప్ అవుతుంటారు. సేన్ కుటుంబం నుంచి వచ్చిన రైమాసేన్ కూడా ఇపుడు తన ట్రాక్‌ని మార్చేసుకుంటోంది. గ్లామర్ సినిమాలకన్నా ఇప్పుడు ఆమె కామెడీ సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. 'ఫన్2ష్, బ్యాచిలర్, 99.9ఎఫ్ఎం వంటి కామెడీ సినిమాల్లో నటించేందుకు కాల్షీట్లు ఇచ్చేసిన రైమా ఈ చిత్రాలన్నీ మంచి హిట్ అవుతాయన్న ఆశాభావంతో ఉంది.***